# శివాజీ జయంతి ర్యాలీలకు పోలీసు అనుమతులు తప్ప నిసరి

- ర్యాలీలో డీజే లకు అనుమతి లేదు
- జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ముందస్తు అనుమతులు త ప్పనిసరి
- ర్యాలీలలో భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లను కత్తు లను ప్రదర్శించరాదు
- అనుమతులు లేకుండా బైక్ ర్యాలీలు చేయరాదు
- శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ర్యాలీలను ప్ర శాంత వాతావరణంలో నిర్వ హించాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

10



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 18-2-2026 పేజీ :12

## మొబైల్ ఫోన్ పోయిందా..

# సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి

### 12 లక్షల విలువచేసే 107 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత

- జిల్లాలో బాధితులు పోగొట్టు కున్న, చోరికి గురైన 107 మొ బైల్ ఫోన్ల విలువ దాదాపు 12 లక్షలు
- జిల్లాలో ఒక సంవత్సరంలో 1000 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత
- మొబైల్ ఫోన్లు తిరిగి రాబట్ట డం కోసం ప్రత్యేక బృందం ఏ ర్పాటు
- 30 రోజుల వ్యవధిలో 107 మొబైల్ ఫోన్లు తిరిగి సంపా దించిన బృందం
- మొబైల్ దు కాణాలు, మొబై ల్ రిపేరింగ్ దుకాణాల లో యజ మానుల అనుమతి లేకుండా మొబైల్ ఫోన్ లు కొనరాదు
- పోగొట్టు కున్న మొబైల్ ఫోన్ తిరిగి పొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసిన బాధి తులు
- రైతు బజార్, బస్టాండ్, రైల్వే స్టేషన్, రిమ్స్ ప్రదేశాలలో జా గ్రత్తలు పాటించాలి
- మొబైల్ దొంగలను పట్టు కోవ డానికి ప్రత్యేక బృందం ఏర్పా టు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్




10



# నేడు మంచిర్యాల బంద్

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 18: బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అక్రమ అరెస్టును నిరసిస్తూ ఈ నెల 19న మంచిర్యాల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలంతా తమకు సహకరించాలని కోరారు. క్యాతన్‌పల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే, దళిత నాయకుడు బాల్క సుమన్‌ను అరెస్ట్ చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. క్యాతన్‌పల్లిలో బీఆర్ఎస్‌కు పూర్తి మెజార్టీ వచ్చినా కూడా కాంగ్రెస్ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్న తీరు యావత్ తెలంగాణ సమాజం అసహ్యించుకుంటుందన్నారు. ఒక్క క్యాతన్‌పల్లిలోనే కాకుండా తొర్రూర్, జనగాం, ఇబ్రహీంపట్నం, జహీరాబాద్, ఇలా హంగ్ వచ్చిన ప్రతి చోట ప్రజాతీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను బెదిరింపులకు గురిచేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులే అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని, కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు పతనమై పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్‌పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశారు.

# స్వలాభం కోసమే ఎమ్మెల్యే సొంత పార్టీకి వెన్నుపోటు పొడిచాడు



- మున్సిపల్ చైర్మన్ పీఠం చేజా రడంతో ప్రజలు నిల దీస్తు న్నారు
- సమాధానం చెప్పలేక ఉక్కి రిబిక్కిరి అవుతున్న ఎమ్మెల్యే
- మాజీ మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

07

# వీధి వ్యాపారండ ప్రమాదాల మధ్య బతుకుబండి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం రోజురోజుకు వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఆ అభివృద్ధి వెలుగుల్లో జీవనోపాధి కోసం పోరాడుతున్న వీధి వ్యాపారుల సమస్యలు మాత్రం చీకట్లోనే మిగిలిపోతున్నాయి. చిన్న చిన్న పెట్టుబడులతో కూరగాయలు, పండ్లు, అల్పాహార పదార్థాలు, రోజువారీ వినియోగ వస్తువులు అమ్ముతూ కుటుంబాలను పోషిస్తున్న ఈ వ్యాపారులు ప్రస్తుతం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సరైన స్థలం లేకపోవడం, మౌలిక సదుపాయాల కొరత, ట్రాఫిక్ రద్దీ, భద్రతా సమస్యలు, అప్పుల బారం ఇవన్నీ కలిసి వారి జీవనాన్ని మరింత కఠినతరం చేస్తున్నాయి. స్థలాల కొరత మూల సమస్య వీధి వ్యాపారుల ప్రధాన సమస్య ప్రత్యేక స్థలాల లేమి. కూరగాయల విక్రయదారులు, పండ్ల వ్యాపారులు, చిన్నచిన్న సరుకులు అమ్మే వారు ఎక్కడైనా ఖాళీ కనిపించిన ప్రదేశంలోనే తమ దుకాణం ఏర్పాటు చేసుకోవాల్సి వస్తోంది. మండల కేంద్రంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డు లేదా వీధి వ్యాపారులకు కేటాయించిన స్థలం లేకపోవడంతో రహదారుల పక్కనే వ్యాపారం సాగిస్తున్నారు. దీనివల్ల ఒకవైపు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుండగా, మరోవైపు వ్యాపారులే ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ఐట్రాఫిక్ రద్దీ భద్రతా ముప్పు రద్దీగా ఉండే ప్రధాన రహదారుల పక్కనే వ్యాపారం చేయడం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించవచ్చనే భయం వెంటాడుతోంది. వాహనాలు వేగంగా దూసుకెళ్తున్న సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీయవచ్చు. కొన్నిసార్లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తుండగా, వ్యాపారులు తాత్కాలికంగా అక్కడి నుంచి వెళ్లి మళ్లీ అదే ప్రదేశంలోకి రావాల్సి వస్తోంది. ఇది వారికి మానసిక ఒత్తిడిని కలిగిస్తోంది. మౌలిక సదుపాయాల



లోపం వర్షాకాలంలో తడిసిపోయే పరిస్థితి, ఎండాకాలంలో మండే సూర్యరశ్మిని తట్టుకోవాల్సిన దుస్థితి వీధి వ్యాపారులదే. తగిన షెడ్లు లేకపోవడంతో సరుకులు పాడైపోవడం సాధారణం. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, చెత్త పారవేత సదుపాయాలు లేవని వారు వాపోతున్నారు. ముఖ్యంగా కూరగాయల మార్కెట్ ప్రాంతంలో పారిశుధ్యం లేకపోవడం వల్ల వినియోగదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. వడ్డీ అప్పుల బారం చాలా మంది చిన్న వ్యాపారులు రోజువారీ పెట్టుబడుల కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకుంటున్నారు. అధిక వడ్డీ రేట్లు కారణంగా రోజువారీ లాభం మొత్తం అప్పుల చెల్లింపులకే సరిపోతుంది. అప్పుల చక్రంలో చిక్కుకుని బయటపడలేని పరిస్థితి నెలకొంది. సరైన ఆర్థిక సహాయం, బ్యాంకు రుణాలు అందుబాటులో లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోంది. వీధి వ్యాపారులు మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రత్యేక మార్కెట్ ప్రాంగణం, షెడ్లు, నీటి సదుపాయం, పారిశుధ్య సౌకర్యాలు కల్పిస్తే ట్రాఫిక్ సమస్యలు కూడా తగ్గుతాయని అభిప్రాయ పడుతున్నారు.

# భూభారతితో రైతుల బాధలు తీరేనా!

**మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి ):** రైతు దేశానికి వెన్నెముక అని ప్రతి రాజకీయ పార్టీ చెప్పే మాట.కానీ రైతుకు న్యాయం చేయాల్సిన వ్యవస్థ ఆలస్యం చేస్తే,ఆవెన్నెముకనే బలహీనపరచినట్లే అవుతుంది.గతంలో రైతుల సమస్యలు పరిష్కరించలేకపోయిందనే విమర్శల మధ్య బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి 2019 చట్టంతో రైతులు ఎదుర్కొన్న సమస్యలువర్ణనాతీతం.ఆసమయంలో రైతు సమస్యలపై పోరాటాలు, పాదయాత్రలు, నిరసనలు నిర్వహిస్తూ ప్రత్యా మ్నాయ పాలనకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ధరణి పోర్టల్ -2019 ని రద్దు చేసి రైతులకు భూమికి భరోసా కల్గించేలా అత్యాధునిక పద్ధతిలో రైతులతో,రైతు సంఘాలతో,మేధావులతో బహిరంగ చర్చలు జరిపి రైతులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం చేపట్టింది.అధికారం చేపట్టిన కొన్ని నెలల తర్వాత రైతు కమిషన్ పేరిట ఒక సంఘాన్ని నియమించి అందులో పలువురు మేధావులకు చోటు కల్పించి పలు చర్చలు జరిపి భూభారతి 2025 చట్టం ప్రవేశం పెట్టిన సంగతి ప్రజలందరికీ తెలిసిన విషయమే.అధికార పగ్గాలు చేపట్టి రెండు సంవత్సరాలు గడిచినా,రైతులకు న్యాయం చేస్తామని చెప్పిన భూమి సంబంధిత సంస్కరణలు అమలులో ఆలస్యం జరుగుతుండటంపై రైతుల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.భూభారతి చట్టం ఆశల చట్టమా? లేక అమలు లేని హామీనా?రైతుల భూసమస్యలకు పరిష్కారం చూపుతామని ప్రకటిస్తూ ప్రభుత్వం భూమి భారతి చట్టాన్ని తీసుకువచ్చింది. భూవివాదాలు, రికార్డు లోపాలు, హక్కుల సమస్యలు పరిష్కరించేందుకు ఇది కీలక సాధనంగా ప్రచారం చేయబడింది. కానీ చట్టం అమలు ప్రారంభమైన ఎనిమిది నెలలు గడిచినా, అప్పీల్ వ్యవస్థ పూర్తిగా పనిచేయకపోవడం రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. ఆన్లైన్ అప్పీల్




మాడ్యూల్ పనిచేస్తుందా లేదా?కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, రైతులు తమ భూసమస్యలపై అప్పీలు దాఖలు చేసుకునేందుకు ప్రత్యేక ఆన్లైన్ మాడ్యూల్ ఏర్పాటు చేయబడింది.కానీ గ్రామీణ స్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. పోర్టల్‌లో మాడ్యూల్ ఉందని చెబుతున్నారు కానీ వినియోగం సాధ్యం కావడం లేదు.దరఖాస్తు విధానం స్పష్టంగా తెలియజేయడం లేదు.అధికారులకు కూడా ప్రక్రియపై స్పష్టత లేదని తెలుస్తోంది.ఇప్పటివరకు జిల్లాలో ఒక్క అప్పీల్ కూడా నమోదు కాలేదని స్థానిక సమాచారం.ఈపరిస్థితి డిజిటల్ పరిష్కారాల పేరిట పరిపాలనా ఆలస్యాన్ని దాచి ఎడుతున్నారా అనే సందేహాలను రైతుల్లో రేకెత్తిస్తోంది. ప్రభుత్వం కార్యాలయాలకు మీ సేవల చుట్టూ రైతులు చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు గ్రామం నుంచి మండల కార్యాలయం,అక్కడి నుంచి రెవెన్యూ కార్యాలయం ఇలా రైతులు తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం మార్గంలభించడంలేదు.అప్పీల్ అథారిటీగా ఉన్న డివిజనల్ స్థాయి అధికారులకు వినతులు వెల్లువెత్తుతున్న చర్యలు ఆలస్యం అవుతున్నాయని రైతులు మండిపడుతున్నారు. ప్రజావాణి వంటి ప్రజా వినతి వేదికల్లో రైతులు దరఖాస్తులు సమర్పిస్తున్నప్పటికీ,స్థితి మారడం లేదు పరిష్కారం ఆలస్యం అవుతోంది



# రాష్ట్రస్థాయి సీఎం కప్‌నకు 'ద్వారక' విద్యార్థినుల ఎంపిక

**దండేపల్లి , ఫిబ్రవరి 18ప్రజాజ్యోతి :** మండలంలోని ద్వారకా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పిహెచ్ఎస్ ) విద్యార్థినులు క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్-2026' పోటీల్లో భాగంగా జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.ఐపాఠశాలకు చెందిన పి. శ్రీహిత ఖో-ఖో విభాగంలో, రోషిణి షాట్‌పుట్ విభాగంలో తమ ప్రతిభతో ఈ అర్హత సాధించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రత్యర్థులపై పైచేయి సాధించి, వీరు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో జరగబోయే తుది పోటీలకు ఎంపికయ్యారు.వీరిని పలువురు అభినందించారు

# నూతన 23వ డివిజన్ కార్పొరేటర్ కర్రు శంకర్‌కు ఘన సన్మానం

**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని తిలక్ నగర్‌లో ఇటీవల నూతనంగా కార్పొరేటర్‌గా ఎన్నికైన కర్రు శంకర్ ను (కాంగ్రెస్) జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కర్రు శంకర్ రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నగర పాలక ఎన్నికల్లో ప్రభుత్వము బీసీలకు కేటాయించిన స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేసి అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు. బీసీ సంఘాల ఉద్యమ ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా, అలాగే మంచిర్యాల జిల్లాలో ప్రధానమైన మూడు రాజకీయ పార్టీలు బీసీ ఉద్యమానికి తలొగ్గి స్పందించాయని వారు అభిప్రాయపడ్డారు. ఇదే చైతన్యంతో రాబోయే రోజుల్లో శాసనసభల్లో కూడా 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా తమ ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. నూతనంగా ఎన్నికైన బీసీ కార్పొరేటర్లు బీసీ ఉద్యమాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు గజ్జల్లి వెంకటయ్య, వేముల అశోక్, చెలిమెల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

**దండేపల్లి,ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల (ఇంటర్నల్ మార్క్స్) పరిశీలన కార్యక్రమం బుధవారం ముమ్మరంగా సాగింది. మండలంలోని తాళ్లపేట, గుడిరేవు, రెబ్బనపల్లి గ్రామాల్లోని పాఠశాలలతో పాటు లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన నిర్మాణాత్మక మూల్యాంకన (ఎఫ్ఏ -1, 2, 3, 4) మార్కులను పర్యవేక్షణ బృందం సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించారు.విద్యార్థులకు పరీక్షల్లో వచ్చిన అసలు మార్కులకు, ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసిన వివరాలకు ఏవైనా వ్యత్యాసాలు ఉన్నాయా అనే కోణంలో బృందం తనిఖీలు చేపట్టింది. రికార్డులను, విద్యార్థుల సమాధాన పత్రాలను పరిశీలించి మార్కుల కేటాయింపుపై సంతృప్తి వ్యక్తం చేశారు.పదో తరగతి వార్షిక పరీక్షల దృష్ట్యా మార్కుల నమోదులో ఎటువంటి పొరపాట్లు



జరగకుండా జాగ్రత్త వహించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాజు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లారి శ్రీనివాస్, సుదర్శన్, రమేష్ దుర్గం చిన్నయ్య, చిన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు తాళ్లపేట విద్యార్థుల ఎంపిక

**దండేపల్లి , ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** మండలంలోని తాళ్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్) విద్యార్థులు క్రీడల్లో తమ అద్భుత ప్రతిభను చాటారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సీఎం కప్-2026' రాష్ట్రస్థాయి పోటీలకు ఈ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపికయ్యారు.

**ఫుట్‌బాల్‌లో సత్తా చాటిన విద్యార్థినులు:**

పాఠశాలకు చెందిన శ్రీనిధి, రాజలక్ష్మి, అంజలి, ఆరాధ్య అనే విద్యార్థులు ఫుట్‌బాల్ క్రీడలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. వీరు ఈ నెల 20 నుండి 23 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరగనున్న తుది పోరులో పాల్గొననున్నారు..

**అత్యా-పత్యా పోటీలకు రాంచరణ్:**

అదేవిధంగా, ఇదే పాఠశాలకు చెందిన టి. రాంచరణ్ 'అత్యా-పత్యా' క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి కూడా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే



రాష్ట్రస్థాయి పోటీల్లో తన ప్రతిభను నిరూపించుకోనున్నాడు. గ్రామీణ ప్రాంతం నుండి క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర రాజధానిలో జరగబోయే పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. గచ్చిబౌలిలో జరగబోయే ఈ పోటీల్లో విజయం సాధించి, పాఠశాలకు, మండలానికి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ కె.హరిత

**కేరమేరి ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి:** జిల్లాలో ప్రజా సంక్షేమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో గల స్టార్ ఫంక్షన్ హాల్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్- కరీంనగర్ వారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలను చేసుకోవాలని, అవసరమైన వారికి ప్రతిమ మెడికల్ సైన్సెస్ వారు కరీంనగర్ లో శస్త్ర చికిత్సలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 2 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రతిమ ఫౌండేషన్ వారు కెరమెరి మండలంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందని, ఈ శిబిరం నిర్వహణలో కెరమెరి మండల సమాఖ్య ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, స్థానిక సర్పంచ్ లు, ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, మండల సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# దండేపల్లిలో మిన్నంటిన సేవాలాల్ జయంతి వేడుకలు

- ఉత్సాహంగా పాల్గొన్న బంజారాలు

**దండేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రమైన దండేపల్లిలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. బంజారా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బంజారా సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక హనుమాన్ ఆలయం నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సాంప్రదాయ నృత్యాలు, జై సేవాలాల్ నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూజలు నిర్వహించి, బంజారా జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ వేడుకల్లో దండేపల్లి సర్పంచ్ రాజేశ్వర్ నాయక్, కర్ణపేట సర్పంచ్ సుభాష్, తానిమడుగు సర్పంచ్ నందిని పాల్గొన్నారు. వీరితో పాటు ఆర్జీపిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ నవీన్, బంజారా సంఘం నాయకులు కిషన్ నాయక్, రతిలాల్, రాములు, అశోక్, తిరుపతి, దశరథ్, నర్సింగ్, బిక్యా, గంగ్యా, రవి నాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

**దండేపల్లి ఫిబ్రవరి 18(ప్రజాజ్యోతి):** మండలంలోని తాళ్లపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం బెల్లంపల్లి లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి, చూపు మందగించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే, కంటి శుక్లాల వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో తాళ్లపేట ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, డి.ఏ.ఓ సిరిమల్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు రహీమ్, పంచాయతీ కార్యదర్శి సత్తయ్య పాల్గొన్నారు. వీరితో పాటు వార్డు సభ్యులు ముత్తె కుమారస్వామి, నాయకులు మాడ దయాకర్, పోదేటి లక్ష్మణ్ గౌడ్, బోదకుంట కిషన్ తదితరులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.



# పెంచికల్పేట్ పీహెచ్‌సీకి 108 అంబులెన్స్ ఏర్పాటు చేయాలి

**ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్‌సీలో 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుకి ఆయన ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అత్యవసరాల్లో ప్రాణాలకు ముప్పు పెంచికల్పేట్ మండల పరిధిలో అనేక గిరిజన గ్రామాలు, దూర ప్రాంతాల వాసులు నివసిస్తున్నారు. రవాణా సౌకర్యాలు పరిమితంగా ఉండటంతో అనారోగ్యం లేదా ప్రమాదం సంభవించినపుడు రోగులను సమయానికి సమీప పట్టణాలకు తరలించడం కష్టతరమవుతోంది. ముఖ్యంగా గర్భిణీలు, ప్రసవ వేదనలో ఉన్న మహిళలు, గుండెపోటు వంటి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొనే వృద్ధులు, రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితులు తక్షణ వైద్య సహాయం అందుకోలేక ప్రమాదంలో పడుతున్నారని చప్పిడి ప్రకాశ్ ఆవేదన వ్యక్తం చేశారు.108 అంబులెన్స్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనాలు అద్దెకు తీసుకుని రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల పేద కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. కొన్ని సందర్భాల్లో సమయానికి ఆసుపత్రి చేరుకోలేక ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోనే 108 అంబులెన్స్‌ను శాశ్వతంగా కేటాయించాలని, పీహెచ్‌సీ సేవలను బలోపేతం చేయాలని చప్పిడి ప్రకాశ్ ఎమ్మెల్యేని



కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు మెరుగుపరచకపోతే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ ఇదేనని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే హామీ వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సమస్యను సానుకూలంగా స్పందించారు. ప్రజల ఆరోగ్యం తనకు ముఖ్యమని, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి పెంచికల్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే హామీతో మండల ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. 108 అంబులెన్స్ అందుబాటులోకి వస్తే అత్యవసర సమయంలో రోగులను సమయానికి ఆసుపత్రులకు తరలించగలమని, అనేక ప్రాణాలు కాపాడగలమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్‌కి కెరమెరి మండలంలో సన్మానం

**కెరమెరి పిబ్రవరి 18,ప్రజా జ్యోతి :** కెరమెరి మండలంలో ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాశ్ గారికి సన్మానం అందజేయబడింది. ఈ కార్యక్రమంలో మండల్ మాజీ పెందుర్ మోతిరం, మాజీ కోప్షన్ సభ్యులు ఖుతుబొద్దీన్, ధనోరా, ఉప సర్పంచ్ రీజ్వాన్, రూప్ లాల్, రాంచందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్ను నాయకులు మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు కూడా హాజరై, చైర్మన్ ఆకాష్ గారి కృషి, సేవలను గుర్తు చేసుకుని ఆయనకు సన్మానం ప్రకటించారు. ఈ కార్యక్రమం సామాజికంగా మరియు రాజకీయంగా పెద్ద గుర్తింపు కార్యక్రమంగా జరిగింది.





## పెంచికల్ పేట్ లో టీ బి స్క్రీనింగ్ పరీక్షలు

**పెంచికల్పేట్ మండలము, ఫిబ్రవరి :18.ప్రజాజ్యోతి:** ప్రాధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెంచికల్పేట్ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో తేదీ 17-2-2026 నుండి 21-2-2026 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 55 మందికి హ్యాండ్ హెల్ట్ యంత్రం ద్వారా టీబీ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఐతీ సీతారామ్ ఐవీఇూ, ఐతీ ాూతీంప్త్రవవఅ మెడికల్ ఆఫీసర్, ఐతీ సతీష్ మెడికల్ ఆఫీసర్ (హోమియో ) టెక్నీషియన్ సునీల్, అనర్తి హల్దాం పాల్గొన్నారు.



## కార్పొరేటర్లకు, కౌన్సిలర్లకు సన్మానం

**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన మంచిర్యాల కార్పొరేషన్ బీజేపీ కార్పొరేటర్లు అలాగే జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్ మున్సిపాలిటీ బీజేపీ కౌన్సిలర్లు బుధవారం హైదరాబాద్ లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ను, బీజేపీ జాతీయ ప్రధన కార్యదర్శి చంద్ర శేఖర్ తివారి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లను అలాగే కౌన్సిలం లను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు

## గొల్లగూడ పాఠశాలలో బోరింగ్ సమస్యకు తక్షణ పరిష్కారం



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** ఖమన గ్రామపరిధి లోని గొల్లగూడ ప్రభుత్వ పాఠశాలలో బోరింగ్ సమస్య తలెత్తడంతో విద్యార్థులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ ఉపసర్పంచ్ లాహుకుమార్ వెంటనే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టించారు. పాఠశాల సిబ్బంది సమస్యను తెలియజేయగానే సంబంధిత సిబ్బందిని పిలిపించి బోరింగ్ మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకున్నామని ఉపసర్పంచ్ తెలిపారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యం పునరుద్ధరించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు ఉపసర్పంచ్ లాహుకుమార్‌ను అభినందించారు. గ్రామాభివృద్ధి, విద్యా సంస్థల సదుపాయాల మెరుగుదలకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి.

**జన్నారం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి):** గర్భిణులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని చింతగూడ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ అన్నారు. మండలంలోని చింతగూడ అంగన్వాడి సెంటర్ 1 లో బుధవారం రోజున ప్రభుత్వం నుండి వచ్చిన యూనిఫాంలు మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తో పాటు కోడిగుడ్లు పంపిణీ చేశారు.అలాగే విద్యార్థులకు అక్షరాభ్యాసము, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం అంగన్వాడి పాఠశాల నిర్వహణ మరియు రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తాటి అనిత, ఏఎన్ఎం భూక్యా రాజేశ్వరి, ఆశా కార్యకర్త కందుల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కాంటాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో అర్లి గ్రామానికి వెళ్లే ఓ ప్రైవేట్ స్కూల్ వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో ప్రైవేట్ పత్తి కొనుగోలు కాంటాలు ఏర్పాటు చేయడం ప్రస్తుతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రహదారి పక్కనే పెద్ద ఎత్తున పత్తి సంచులు గుంపులుగా పేరుకుపోవడం, ట్రాక్టర్లు,ఇతర పత్తి లోడుతో వాహనాలు ఎక్కడ పడితే అక్కడ నిలిపివేయడం వల్ల సాధారణ రాకపోకలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ఉదయం పూట ప్రజలు, విద్యార్థులు స్కూల్‌కి, కాలేజీకి వెళ్లే సమయాల్లో పరిస్థితి మరింత విషమంగా మారుతోంది. రోడ్డు దాటేందుకు ప్రయత్నించే సమయంలో భారీ వాహనాలు కదులుతుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రధాన రహదారి అర్లి గ్రామానికి, అనుసంధానం ఉన్న గ్రామాలకు, ఓ ప్రైవేట్ స్కూల్ కావడంతో పాటు అర్లి గ్రామం ప్రజలకు ప్రధాన అనుసంధానంగా ఉంది. సమీపంలోనే ఓ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి ఉండటం వల్ల రోజువారీ రద్దీ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే అంబులెన్స్‌లు ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడం ప్రమాదకరంగా మారుతోంది. రోగులను ఆసుపత్రికి తరలించడంలో ఆలస్యం జరిగితే ప్రాణాపాయం కలిగే అవకాశముందని స్థానికులు వాపోతున్నారు. పత్తి కొనుగోలు కాంటాల వద్ద సరైన పార్కింగ్ సదుపాయాలు లేకపోవడంతో ట్రాక్టర్లు, ఆటోలు, లారీలను నేరుగా రహదారిపైనే నిలిపివేస్తున్నారు. కొన్నిసార్లు రెండు వైపులా వాహనాలు నిలిచిపోవడంతో రహదారి పూర్తిగా బ్లాక్ అవుతోంది. ట్రాఫిక్ నియంత్రణకు ఎలాంటి సిబ్బంది లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తోంది. రాత్రి



సమయాల్లో తగిన లైటింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇదిలా ఉండగా తూకం విషయంలోనూ రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పత్తి బరువులు కొలిచే తూకం యంత్రాల్లో తేడాలు ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండా కొనుగోలు జరుగుతుందని రైతులు ఆరోపిస్తున్నారు. తూకం చూపే బరువు, రైతులు తీసుకొచ్చిన పత్తి పరిమాణానికి సరిపోవడం లేదని, కొందరు మధ్యవర్తులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. దీంతో రైతులు గందరగోళానికి గురవుతూ నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో విచ్చలవిడిగా పత్తి కొనుగోలు జరుగుతుండటంతో నియంత్రణ లోపిస్తున్నదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం నిర్ణీత ప్రదేశాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రహదారికి దగ్గరగా కార్యకలాపాలు నిర్వహించకూడదని చెబుతున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితిలో ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. స్థానిక ప్రజలు, వాహనదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కెరమెరి ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యాభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండలం మెడి గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థుల హాజరు పట్టిక, తరగతి గదులు, వంటశాల, సరుకుల నిల్వ గది, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంబంధం చేయాలని, ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, సరుకుల నిల్వలు, విద్యా బోధన తీరు పరిశీలించారు. ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, వంటశాల, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థినుల ఆరోగ్య పట్ల దృష్టి సారించాలని తెలిపారు. మండలంలోని పల్లె దవాఖానా ను సందర్శించి సార్ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల నిల్వల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి



వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సామూహిక మరుగుదొడ్ల పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల సంఖ్య, సౌకర్యాల వివరాలు తెలుసుకుని పిల్లలకు ఇవ్వవలసిన పోషక ఆహారం క్రమం తప్పకుండా అందించాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యశాల అందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని సావర్ ఖేడా గ్రామంలో ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పాలు సూచనలు చేశారు.



# నేడు మంచిర్యాల జిల్లా కేంద్రంలో శివాజీ జయంతికి శోభాయాత్ర

**మంచిర్యాల, 18,ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి):** తల్లికి ఇచ్చిన మాట కోసం జీవితాన్ని అంకితం చేసిన యువతకు స్ఫూర్తిదాయకుడు, సనాతన ధర్మ రక్షకుడు, హిందూ సమాజానికి గర్వకారణమైన మహనుభావుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని శివాజీ విగ్రహ సాధన సమితి అధ్యక్షులు కర్ణకంటి రవీందర్ అన్నారు. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 19న మంచిర్యాల జిల్లా కేంద్రంలో శివాజీ విగ్రహ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శోభాయాత్రకు సనాతన ధర్మ రక్షకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు డా. రాజ్ కిరణ్, కోశాధికారి ముత్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు జూపక సుధీర్, కండె బద్రి నారాయణ, నాగారపు సంతోష్ కుమార్, తాళ్ల ఆదిరెడ్డి, అమిత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ మండల విద్యాధి కారికి (ఉ డి ఐ సి )సమాచారం కొరకు వినతి పత్రం...

**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 18ప్రజాజ్యోతి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలములో విద్యాధి కారికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఖణాజు (ఉ డి సి )సమాచారం కోసం జిల్లా సమాచారసహాయ కార్యదర్శి కుమ్మరి లింగయ్య మండల విద్యాధి కారికి వినతి పత్రం అంద చేశారు.

## భౌతిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో మురిమడుగు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ప్రతిభ.

**జన్నారం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి):** మండల స్థాయి భౌతికశాస్త్ర ప్రతిభా పరీక్షలో జన్నారం మండలంలోని మురిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జాదవ్ నవదీప్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదవ తరగతి 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన మండల స్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షలో జాదవ్ నవదీప్ ప్రథమ స్థానం సాధించడం ఆనందించదగ్గ విషయమని, విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాలలో తీర్చి దిద్దడమే ముఖ్యంగా మేము,మా ఉపాధ్యాయులము కృషి చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గూడూరి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు జాదవ్ నవదీప్ ను అభినందించారు



# చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టు అక్రమం

- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్ అక్రమమని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు . బాల్క సుమన్ అరెస్టును ఖండించి నేడు (19 న )మంచిర్యాల బంద్ కు పిలుపు ఇచ్చినట్లు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు బుధవారం తెలిపారు .క్యాతన్ పల్లిలో కాంగ్రెస్ అప్రజాస్వామిక, అహంకార చర్యలను అడ్డుకున్నందుకు మాజీ ఎమ్మెల్యే దళిత నాయకుడు బాల్క సుమన్ ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. క్యాతన్ పల్లిలో బి అర ఎస్ పార్టీ కి పూర్తి మెజారిటీ వచ్చినా కూడా కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన తీరు చూసి యావత్ తెలంగాణ అసహ్యించుకుంటున్నది తెలిపారు. అధికార బలం,పోలీసు బలం,ధన బలంతో,చట్టాలను తుంగలో తొక్కడం కాంగ్రెస్ అరాచక వైఖరికి పరాకాష్ట చేరింది అన్నారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ మార్కు గూండాగిరి రాజ్యం ఏలుతుందన్నారు. హంగ్ వచ్చిన చోటల్లా ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురిచేస్తూ, కిడ్నాపులకు తెగబడుతూ ప్రజా తీర్పును కాలరాస్తున్న తీరుకు నిదర్శనాలు ఎన్నో అని, రక్షణ కల్పించాల్సిన పోలీసులే



అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారు అని అన్నారు మరియు కాంగ్రెస్ పాలనలో ప్రజస్వామ్య వ్యవస్థలు పతనమైపోతున్న తీరుకు నిదర్శనమన్నారు. ఒక్క క్యాతన్ పల్లి మాత్రమే కాదని, తొర్రూరు,జనగాం, ఇబ్రహీంపట్నం,జహీరాబాద్ ఇలా సహా హంగ్ వచ్చిన ప్రతి చోటా ప్రజా తీర్పును గౌరవించకుండా చైర్మన్ పీఠాలను అడ్డదారుల్లో దక్కించుకుంటున్నారని తెలిపారు .బాల్క సుమన్ ను భేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామిక వాతావరణంలో క్యాతన్ పల్లి చైర్మన్ ఎన్నిక జరిగేలా బాధ్యత వహించాలని ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ అక్రమ అరెస్టు కి నిరసనగా మద్దతుగా మంచిర్యాల జిల్లా బందుకు పిలుపునిచ్చినట్లు మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు .

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**మందమర్రి టౌన్ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని సింగరేణి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ అన్నారు. బుధవారం శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని సింగరేణి పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం రాధాకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడ పథకాన్ని ఆవిష్కరించి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువులో ప్రతిభ కనబరచడం ఎంత ముఖ్యమో, క్రీడల్లోనూ అదే స్థాయిలో ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సర్వాంగసుందర అభివృద్ధిని సాధించాలంటే చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జోనల్ స్థాయి పోటీల్లో. మంచిర్యాల బెల్లంపల్లి మందమర్రి లక్సెట్టిపేట్ గోదావరిఖని కాగజ్ నగర్ జట్లు పాల్గొన్నాయి మందమర్రిలో విద్యార్థులు ఉత్సాహంగా




పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. పరుగుపందేలు, కబడ్డీ కోకో వాలీబాల్ త్రో బాల్ రిలే రేస్ తదితర పోటీల్లో విద్యార్థులు పోటీ పడి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజేతలకు అతిథులు చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో జిఎం రాధాకృష్ణను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్ డివిజనల్ మేనేజర్ సదాశివరెడ్డి, మంచిర్యాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్ రెడ్డి, కరీంనగర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎం రాజు, అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోఆర్డినేటర్లు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులను పరిశీ లిస్తున్న సర్పంచ్ నీలిమ – రవీందర్ రెడ్డి

**నేరడిగొండ ఫిబ్రవరి 18 ( ప్రజాజ్యోతి ):** నేరడిగొండ మండల కేంద్రంలో డ్రైనేజీలు పూర్తిగా నిండిపోవడంతో సర్పంచ్ నీలిమ,– రవీందర్ రెడ్డి పూడికను మల్టీ వర్కర్లతో పూడికను తీయించారు. అనంతరం పంచాయతీ సెక్రెటరీ నర్సారెడ్డి తో కలిసి పలు వీధుల్లో గల తాగునీటి సమస్య మరియు వీధి దీపాలను పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ, ప్రతి వీధిలో కూడా వీధి దీపాలు, తాగునీటి సమస్య లేకుండా చూస్తామని తెలియజేశారు. ఇందులో గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ నర్సారెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# క్యాన్సర్ తో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి.

**జన్నారం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రానికి చెందిన శనిగారపు మహేష్ అనే వ్యక్తి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ బుధవారం రోజున హైదరాబాద్ ఆసుపత్రికి వెళ్లి ఆయన



ను పరామర్శించి రూపాయలు ఐదువేలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్ర శేఖర్ మాట్లాడుతూ దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి క్యాన్సర్ తో బాధపడుతున్న శనిగారపు మహేష్ కి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

## అబ్దుల్ కలాం కుటుంబాన్ని ఎమ్మెల్యే కోవ లక్ష్మి పరామర్శ



**కేరమేరి, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** కేరమేరి మండల మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం గారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయంలో సానుభూతి ప్రకటించేందుకు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి గారు ఈ రోజు అబ్దుల్ కలాం గారి నివాసానికి చేరుకుని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి గారు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచారు. పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, కౌన్సిలర్లు చిలువేరు వెంకన్న, దూడల అశోక్, తుకారాం, సందీప్, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## నీటి సమస్య కై చేతి పంపు ఏర్పరచిన గ్రామ సర్పంచ్....

**పెంచికల్పేట్ మండలం, ఫిబ్రవరి. 18:ప్రజాజ్యోతి:** ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకి ఇచ్చిన మాట ప్రకారం పెంచికల్పేట్ గ్రామ పంచాయతీలో చేతి పంపు మోటార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్య రాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ ప్రజలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపిఎఫ్‌ను త్వరితగతిన చెల్లించడానికి కృషి

- సిఎంపిఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరీ
- సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో "6వ ప్రయాస్" కోఆర్డినేషన్ కమిటీ సమావేశం
- జీరో పెండెన్సీ లక్ష్యం

**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి ఉద్యోగులకు ఎలాంటి జాప్యం లేకుండా (సీఎంపిఎఫ్) కోల్ మైండ్స్ ప్రావిడెంట్ ఫండ్ ను త్వరితగతిన చెల్లించడానికి కృషి చేయనున్నట్లు సిఎంపిఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరీ తెలిపారు.మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్ నందు సామాజిక భద్రత వినియోగాన్ని హామీగా కల్పించేందుకు సింగరేణి సంస్థలో సిఎంపిఎఫ్ ఆధ్వర్యంలో "6వ ప్రయాస్ అలాగే కోఆర్డినేషన్ కమిటీ మీటింగ ప్రత్యేక కార్యక్రమం ను భుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవిష్య నిధి (ప్రావిడెంట్ ఫండ్), పెన్షన్ దావాలను తక్షణ పరిష్కారానికి సంబంధించి చురుకైన చర్యలు తీసుకోవడం ద్వారా " జీరో పెండెన్సీ" సాధించడం ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశమును నిర్వహించారు.ఈ సమావేశంతో ఏరియా డిజిఎం ( పర్సనల్) అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, సిఎంపిఎఫ్ గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరి పచౌరీ ,అసిస్టెంట్ సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కె గోవర్ధన్ లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 90 రివైజ్డ్ పెన్షన్స్ పేమెంట్ ఆర్డర్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఎజిర్య జనరల్ మేనేజర్ ముని గంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ నంబర్ అలాట్ మెంట్, పదవి విరమణ పొందిన ఉద్యోగుల క్లయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సిఎంపిఎఫ్ పెన్షన్



సంబంధించిన లావాదేవీలను సి-కేర్స్ పోర్టల్ ద్వారా జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరీ మాట్లాడుతూ, బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సిఎంపిఎఫ్ కు సంబంధించిన పెండింగ్ వెన్షన్ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా సీఎం పీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని, ఈ సమావేశములో ఉద్యోగులకు సంభంధించిన సిఎంపిఎఫ్ సమస్యలపైన సి కేర్స్ పోర్టల్ ద్వారా పరిష్కరించే విధానలను సిఎంపిఎఫ్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఒప్పంద ప్రాతిపదికన పనిచేస్తున్న మహిళలకు వారి సీఎం పీఏ వివరాలను వారి యొక్క మొబైల్లలో చూపించారు ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఅ ఐ టి యు సి బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీనియర్ పర్సనల్ ఆఫీసుర్లు ఎస్. సురేందర్, అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ ఎం కొమురయ్య, జనరల్ మేనేజర్ కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్, సీఎంపీఎఫ్ కార్యాలయ సిబ్బంది, గనుల సంక్షేమ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దైవదర్శన కు వెళ్తుండగా విషాదం





**లారీ ఢీకొని దంపతుల మృతి**

**జైపూర్, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** దైవదర్శనానికి బయలుదేరిన దంపతుల రోడ్డు ప్రమాదంతో విషాదాంతమైంది. జైపూర్ మండల పరిధిలో బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల తెలిపిన వివరాల మేరకు, మంచిర్యాల జిల్లా సిసిసి నస్పూర్ సంగమల్లయ్యపల్లెకు చెందిన బేతోజు నారాయణ, బారతమ్మ దంపతులు ద్విచక్రవాహనంపై వేలాల మల్లన్న స్వామి దర్శనానికి వెళ్తున్నారు. ఇందారం ఖాసీంపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి పై ప్రయాణిస్తున్న సమయంలో వెనుక నుంచి అతివేగంగా వచ్చిన బోర్‌వెల్స్ లారీ వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మృతుల కుమారుడు బేతోజు శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ వెల్లడించారు. దైవదర్శన యాత్రలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనతో గ్రామంలో తీవ్ర శోక వాతావరణం నెలకొంది. రోడ్డు భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం కృషి

**5వ వార్డు కౌన్సిలర్ కొదండవార్ స్వప్నరాణి**



**ఆసిఫాబాద్ టౌన్ పిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని 5వ వార్డు కౌన్సిలర్ కొదండవార్ స్వప్నరాణి తెలిపారు. నేడు 5వ వార్డులో స్వంత నిధులతో నూతన వాటర్ మోటార్ ఏర్పాటు చేసి బజార్‌వాడి రహ్మత్ నగర్ వాసుల నీటి సమస్యను పరిష్కరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జంజీరాల తిరుపతి గారి ఇంటి నిర్మాణంలో స్లాబు వేయుటకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వప్నరాణి మాట్లాడుతూ, ప్రజలు ఎంతో విశ్వాసంతో తనను గెలిపించారని, వారి ఆశలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. 5వ వార్డు సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా వార్డు సభ్యురాలిని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖలీమ్ గారిని వార్డు ప్రజలు సాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల సాయి కృష్ణ, తిరుపతి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోగస్ ఓట్ల పోలింగ్‌పై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి ఫిర్యాదు




**మంచిర్యాల, 18, ఫిబ్రవరి ( ప్రజా జ్యోతి ):** మున్సిపల్ ఎన్నికల్లో బోగస్ ఓట్లు పోలింగ్ చేయించిన ఘటనపై బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను బుధవారం ఆశ్రయించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 52వ డివిజన్‌లో బోగస్ ఓట్లు పోలింగ్ అయ్యాయని ఆరోపిస్తూ, 52వ డివిజన్ బీజేపీ అభ్యర్థి కోటగిరి స్వాతి రవి కుమార్తో కలిసి హైదరాబాద్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డిను కలసి ఫిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనైతిక మార్గాల్లో విజయం సాధించిందని ఆరోపించారు. జన్మభూమి నగర్ పరిధిలోని ఇంటి నంబర్ 4-128 వద్ద మందమర్రి మున్సిపాలిటీకి చెందిన దాదాపు 130 బోగస్ ఓట్లను 52వ డివిజన్ ఓటర్లుగా నమోదు చేయించి, పోలింగ్ రోజున అక్కడ ఓట్లు వేయించారని తెలిపారు. అలాగే ఇంటి నంబర్లు 4-59, 4-101ల వద్ద లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలకు చెందిన గ్రామ పంచాయతీ ఓటర్లను ఇక్కడ నమోదు చేయకుండా మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు వేయించారని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఇలా ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలిచిందన్నారు., ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపించి బోగస్ ఓట్లతో గెలిచిన 52వ డివిజన్ కార్పొరేటర్ స్రవంతి కిషోర్ ఎన్నికను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కోటగిరి రవి కుమార్, మాజీ ఎంపీపీ బేర సత్యనారాయణ, నల్ల రవి కుమార్తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల్లో ఫెయిల్ అయిన లీడర్

## పెద్దాయన దగ్గర అట్టర్ ఫ్లాప్

**జైపూర్ ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి హ** జైపూర్ మండల రాజకీయాల్లో ఒకప్పుడు హడావుడిగా పేరు వినిపించిన ఓ నాయకుడు ఇప్పుడు ప్రజల్లో పూర్తిగా విఫలమైపోయినట్టు పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తన మాటలతో ఆకట్టుకున్నా, ఆచరణలో మాత్రం జీరోగా మారడంతో ప్రజలు దూరమవుతున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, కేవలం స్వప్రచారానికి పరిమితమైపోయిన ఈ నాయకుడు గ్రామాల సందర్శనలకు కూడా దూరమయ్యాడు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గాలికొదిలేయడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. మాటలు ఎక్కువ పని లేదు అనే విమర్శలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

### పెద్దాయన దగ్గర అట్టర్ ఫ్లాప్

తనకు మద్దతుగా నిలుస్తారని భావించిన పెద్దాయన వద్ద కూడా ఈ నాయకుడి ప్రభావం తగ్గిపోయినట్టు సమాచారం. మొదట్లో నమ్మకం ఉంచినా, కాలక్రమేణా పనితీరు లోపం, ప్రజల్లో ఆదరణ తగ్గిపోవడం వల్ల పెద్దాయన కూడా నిరాశ వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. పార్టీ కార్యక్రమాల్లోనూ ఈ నాయకుడికి ప్రాధాన్యం తగ్గినట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

### స్వప్రయోజనాల రాజకీయాలే కారణమా?

ప్రజాసేవ అనే మాటలు పలికినా, వాస్తవంగా వ్యక్తిగత లాభాల కోసమే రాజకీయాలు చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతర నాయకులను కలుపుకుపోవడంలో విఫలమై,నేనే అన్నీ అనే ధోరణితో ముందుకెళ్లడం వల్ల తన సొంత వర్గంలోనే విభేదాలు తలెత్తాయి. ఫలితంగా కీలక కార్యకర్తలు కూడా దూరమవుతున్నారు.

### భవిష్యత్‌పై అనిశ్చితి

ప్రజల్లో ఆదరణ కోల్పోయి, పెద్దల వద్ద కూడా నమ్మకం కోల్పోతే రాజకీయ భవిష్యత్ ప్రమాదంలో పడటం సహజం. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ నాయకుడి రాజకీయ ప్రయాణం త్వరలోనే ముగిసే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి ప్రజాభిమానాన్ని సంపాదించలేని నాయకత్వం ఎంతకాలం నిలబడలేదో ఈ ఉదాహరణ మరోసారి చాటి చెబుతోంది. ప్రజలే బలం అన్న సత్యాన్ని మరచిన నాయకుడికి ఇదే గుణపాఠమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎమ్మెల్యే , నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



**ఖానాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గం లోని మండలాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గురువారం పర్యటించనున్నారు ఉదయం 10 గంటలకు కడెం మండలం గంగాపూర్ (దత్తోజీపేట్ )గ్రామంలో 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ ఉదయం 10:30కు కడెం మండలం దుబ్బతండ లో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ ఉదయం 11:30 నిమిషాలకు కడెం మండలం అంబర్పేట్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజలు నిర్వహిస్తారు మధ్యాహ్నం 12 గంటలకు కడెం మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు కడెం మండలం పెద్దూర్ పెద్దూర్ తండా లో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. మధ్యాహ్నం 1గంట 10 నిమిషాలకు ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ మధ్యాహ్నం 1గంట 30 నిమిషాలకు ఖానాపూర్ మండలం దిలావర్పూర్ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరవుతారు. మధ్యాహ్నం 3 గంటలకు పెంబి మండలం నాగపూర్ గ్రామంలో వి ఓ భవన నిర్మాణానికి గాను భూమి పూజ చేస్తారు. మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు పెంబి మండల కేంద్రంలో వివో భవన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారు సాయంత్రం 4 గంటలకు పెంబి మండలం శేట్పెల్లి గ్రామంలో వి ఓ భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని పార్టీ వర్గాలు ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధికారులు పాల్గొనాలని కోరారు

# స్వలాభం కోసమే ఎమ్మెల్యే సొంత పార్టీకి వెన్నుపోటు పొడిచాడు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** స్వలాభం కోసం సొంత పార్టీకే వెన్నుపోటు పొడవడమే కా కుండా అదిలాబాద్ మున్సి పల్ చైర్మన్ ఒక హిందువే అ యినా ఎందుకు ఎమ్మెల్యే ఓర్వలేక పోతున్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ చై ర్మన్ పీఠం గురించే ప్రజలు, స్వంత పార్టీ నేతలు వేస్తున్న ప్రశ్నలకు ఎమ్మెల్యే పాయల్ సమాధానం చెప్పలేకపోతు న్నారని, అదే ఫ్రస్టేషన్ లో మితిమీరి వ్యాఖ్యలు చేస్తు న్నారని మాజీమంత్రి జోగు రామన్న అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో ఆయన పాల్గొని ఎమ్మె ల్యే వ్యాఖ్యలను ఖండించా రు. బీ.ఆర్.ఎస్ పార్టీ అం తర్గత విషయాలపై ఎమ్మె ల్యేకు సంబంధమేంటని ప్రశ్నించిన ఆయన అడుగ డుగునా ప్రజలు ప్రశ్నిస్తుంటే ఏ మాట మాట్లాడాలో తెలి యక తనపై విమర్శలు చేస్తు న్నారని అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడింది ఎ వరో ఆదిలాబాద్ ప్రజలందరికీ తెలుసని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల గురించి విమ ర్శలు చేయడం సిగ్గుచేటని, తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకే బి ఆర్ ఎస్ లో చేరి కేసీఆర్ కు అండగా నిలిచిన ట్లు గుర్తు చేశారు. ప్రజల నుం డి వస్తున్న విమర్శలను తట్టు కోలేక నిందలు మోపే ప్రయ త్నం చేస్తున్న ఎమ్మెల్యే రా ష్ట్రంలోని పలు మున్సి పా లిటీలలో కాంగ్రెస్, బీజేపీ కలిసి ఏ విధంగా చైర్మన్ పీ ఠాన్ని పంచుకున్నాయో సమా ధానం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు మనో హర్,పట్టణ అధ్యక్షులు అజే య్, ఇజ్జగిరి నారాయణ, సాజితోద్దీన్,గంద్రత్ రమేష్, వెనుగంటి ప్రకాష్, కేమ శ్రీకాంత్, కొండ గణేష్, పాల్గొన్నారు.





# మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మండల నాయకులు

**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి:** నిర్మల్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన అప్పాల కావ్య , గణేష్ చక్రవర్తిని బుధవారం రోజున ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, లక్ష్మణ చాంద మాజీ మండల అధ్యక్షులు కొంద్ర నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ ఠాకూర్, మోహన్ లు వారిని కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శు భాకాంక్షలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**బోథ్, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని వెంకటేశ్వర మందిర సమీపానికి కూతవేటు దూరంలో బుధవారం రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నట్లుగా ఎస్సై వి పురుషోత్తం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను తెలుపుతూ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన ధోపతి సురేందర్ అనే యువకుడు అదిలాబాదులోని బంధువుల ఇంటికి వెళ్లి తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా బోథ్ వైపు నుండి ఇచ్చోడకు చెందిన వన్నెల లక్ష్మణ్ అనే వ్యక్తి మోటార్ సైకిల్ ను అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణమైనట్లుగా తెలిపారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు.

# టర్న్ అరౌండ్ ప్లాన్ పురోగతి పై నిర్ణీత లక్ష్యాలు సకాలంలో చేరుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** త్రైమాసికానికి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతిపై నిర్ణీత లక్ష్యా లను సకాలంలో చేరుకోవాల ని, పెండింగ్ అంశాలను త్వరి తగతిన పరిష్కరించి పూర్తి చే యాలని జిల్లా కలెక్టర్, డి ఎల్ ఈ సి చైర్మన్ రాజర్షిషా అధికా రులను ఆదేశించారు. 9వ జి ల్లా స్థాయి సాధికారత కమిటీ, జిల్లా స్థాయి పర్యవేక్షణ సమీ క్షా కమిటీ సమావేశాలు నిర్వ హించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల కు సంబంధించిన నియామకా లు, కారుణ్య నియామకాలు, గ్రాట్యుటీ మంజూరు, ఉద్యోగు ల పే-ఫిక్సేషన్, ఇతర అంశా లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా, డిఎల్ఈసి చైర్మన్ మా ట్లాడుతూ డిసెంబర్ 31, 202 5 తో ముగిసిన త్రైమాసికాని కి సంబంధించి పారామీటర్లు 'టర్న్ అరౌండ్ ప్లాన్' పురోగతి పై నిర్ణీత లక్ష్యాలను సకాలం లో చేరుకోవాలని అధికారు లను ఆదేశించారు. వివిధ ప్యాక్స్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది బదిలీ విజ్ఞప్తులపై సుదీర్ఘంగా చర్చించి పార ద ర్శకంగా ప్రక్రియ నిర్వహించా లని, ఆయా ప్యాక్స్ పరిధి లోని స్టాఫ్ అసిస్టెంట్ల బదిలీ లు, ప్యాక్స్ కార్యదర్శుల సర్వీ సు వ్యవహారాలపై సమీక్షించి, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాదు, ఆసిఫాబాదు జిల్లా సహకార అధికారి మోహన్, మంచిర్యాల జిల్లా సహకార అధికారి ఎం.సత్యనారాయణ, నిర్మల్ జిల్లా సహకార అధికారి జె. నర్సయ్య, డిడిఎం నాబార్డ్ అబ్దుల్ రావూఫ్, వీరభద్రుడు, ఇన్-ఛార్జ్ సీఈఓ సిహెచ్. రవి, జిఎం ఇ. సూర్య ప్రకాష్, డిజిఎం టి.వెంకటేశ్వర స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శివాజీ జయంతి ర్యాలీలకు పోలీసు అనుమతులు తప్పనిసరి



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్న సంద ర్భంగా ఎలాంటి ర్యాలీలకైనా సభలకైనా ముందస్తు అను మతులు తప్పనిసరిగా తీసు కోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియ జే శారు. శివాజీ జయంతి సంద ర్భంగా జిల్లావ్యాప్తంగా జరిగే ర్యాలీలకు తప్పనిసరిగా ముం దస్తు అనుమతులను పొందా లని జిల్లా ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా బైక్ ర్యాలీలు అ నుమతులు లేకుండా చేయ రాదని సూచించారు. పట్ట ణంలో శాంతిభద్రతల సమ స్యలు తలెత్తకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండడానికి, ముందస్తు చర్యలు చేపట్టడానికి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. ముఖ్యంగా ర్యాలీలలో డీజేలకు అనుమతి లేదని తెలిపారు. శబ్ద కాలుష్యం కలగకుండా అధిక శబ్దం వల్ల ప్రమాదాలు సంభవించకుండా డీజేలు నిర్వహించ రాదన్నారు. అదేవిధంగా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా తల్వార్లతో, కత్తులతో ప్రదర్శనలు చేయరాదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కత్తులతో తలవార్లతో సోషల్ మీడియా నందు పోస్టులు పెడుతూ వాట్సఅప్ నందు స్టేటస్ గా ఉంచుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చర్యలు తప్పమన్నారు. ర్యాలీలలో రంగురంగుల పేపర్లు వచ్చే యంత్రాలకు, హోలీ రంగులకు అనుమతులు లేవని తెలిపారు. అనుమతులు తీసుకొని ర్యాలీలు నిర్వహించే మార్గంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టడానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ర్యాలీలలో ఇతర మతాలను కించపరిచేలా స్లోగన్లు చేయడం చట్టరీత్యా నేరంగా పరిగణించబడుతుందని తెలిపారు.

# మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయాలి




**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** దేశంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని సంద ర్భంలో మనకు అత్యంత వి లువైనది, తక్కువ సమ యం లో ఎక్కువ పని చేసే సాంకే తిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరా లు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధా రణంగా ప్రజలు మొబైల్ ఫో న్లు పోగొట్టుకోవడం, తాత దొం గలించబడటం జరుగు తుం ది. పోగొట్టుకున్న వాటిని పొం దాలంటే, బాధితులు వెంటనే https://www.ceir.gov.in అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదిం చాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ తెలియజేశా రు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 30 రో జుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టు కున్నటువంటి, దొంగలించబ డినటువంటి 107 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. ఒక సంవత్సర కాలంలో 1000 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తంలో రాబట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధి తులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వా రు ఎంతగానో కష్టపడి కొను క్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదు ద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగ తనాలు జరిగే ప్రాంతా లు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగ తనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించ డం లాంటివి జరుగుతున్నా యని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటిం చాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో గురువారం స్థానిక పోలీస్ హె డ్ క్వార్టర్స్ సమావేశం మంది రంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకు న్న, చోరీకి గురైనటువంటి బా ధితులకు 107 మొబైల్ ఫోన్లు (దాదాపు 12.5 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అం దుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్ర త్యేక ధన్యవాదాలు కృతజ్ఞ తలు తెలిపారు. జిల్లాలో ఇ ప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1000 మొబైల్ ఫో న్లను బాధితులకు తిరిగి అం దజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబై ల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధి తులకు అందజేయడం జరు గుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజ మానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ య జ మాని అనుమతి సరైన ప త్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదివరకే ఇద్దరు దొంగలను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్, నవనీత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ ను అభినందించిన బిజెపి జాతీయం నాయకులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజా జ్యోతి):** జాతీయ స్థాయి బీజేపీ నా యకులు హైదరాబాద్ లోని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ ని ప్రత్యేకంగా అభి నందించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికం గా రాష్ట్రంలోనే 21 మంది కౌ న్సిలర్లను గెలిపించి విజయా న్ని సాధించినందుకు ఆయ నను ప్రశంసించారు. ఆదిలా బాద్ పట్టణంలో పార్టీ బలో పేతానికి, అభివృద్ధి కార్యక్ర మాల అమలుకు, ప్రజలతో నిరంతర సంబంధాలు కొన సాగిస్తూ విశ్వాసాన్ని పొంద డంలో ఎమ్మెల్యే పాయల్ శం కర్ నాయకత్వం కీలక పాత్ర పోషించిందని నాయకులు తెలిపారు.ప్రజల ఆశీస్సులు, పార్టీ శ్రేణుల కృషి, కేంద్ర ప్రభు త్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల విశ్వాసం వల్లే ఈ విజయం సాధ్యమైందని పే ర్కొన్నారు.ఇదే ఉత్సాహంతో ఆదిలాబాద్ సమగ్ర అభివృ ద్ధికి మరింత కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

# నేటి నుంచి మైనార్టీ సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాలు

**ఖానాపూర్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి)** ముస్లిం మైనార్టీల్లో అత్యంత పవిత్రమైన పండగల్లో రంజాన్ అత్యంత ప్రాధాన్యమైనది ఈ సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాసాలతో అల్లాను కొలిచే మా సంగా రంజాన్ మాసం ఫిబ్రవరి 19 నేటి నుంచి ప్రారంభం కానుంది అత్యంత పవిత్రంగా పద్ధతిగా ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి అల్లాను ప్రార్థించి వారి వారి కుటుంబాల్లో అష్ట కష్టాలను పారదోలి శాంతి సౌభాగ్యాలు నెలకొల్పాలని ప్రార్థించే మాసాన్ని రంజాన్ గా పిలవబడుతుంది ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో రంజాన్ మాసాన్ని పరిగణలోకి తీసుకొని ఆయా ప్రాంతాల్లో మజీద్ పరిసర ప్రాంతాల్లో సౌకర్యాలు మెరుగుపరిచి అల్లాను కొలిచే ముస్లిం సోదరులకు ప్రభుత్వం తరపున వృత్తి ఉద్యోగాల్లో వెసులుబాటును కల్పించి మైనార్టీలకు మద్దతుగా రంజాన్ వెసులు బాటు కల్పించి అల్లాను ప్రార్థించే దిశలో సహకరిస్తారు

# ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని



**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** రంజాన్ పండుగను పురస్క రించుకుని శాంతి భద్రతల పరిరక్షణ, పండుగను ప్రశాం తంగా నిర్వహించే దిశగా ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఇన్ స్పెక్టర్ కె. నాగరాజు ఆధ్వ ర్యంలో ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా మసీదు లు, ప్రార్థనా స్థలాలు మరియు ప్రజా ప్రదేశాల్లో ప్రశాంతంగా ఉండాలని, ట్రాఫిక్ నిబంధన లు అనుసరించాలని సూచిం చారు.ఏవైనా అనుమానా స్ప ద ఘటనలు గమనించిన వెం టనే పోలీసులకు సమాచారం అందించాలని, వదంతులు న మ్మకుండా పరస్పర సామర స్యంతో రంజాన్ పండుగను జరుపుకోవాలని కోరారు. ముస్లిం పెద్దలు పోలీసుల చ ర్య లను అభినందిస్తూ పండు గను ప్రశాంతంగా నిర్వహిం చేందుకు పూర్తి సహకారం అం దిస్తామని తెలిపారు.